

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం

గురువారం
23-5-2024
పేజీల 5


## అంగరంగ వైభవంగా

# 'అప్పన్న' స్వాతిహోమం

-వేదమంత్రాలతో పులకించిన సింహగిరి -పరవశించిన భక్తజనం





**విశాఖపట్నం, మే 23 మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి స్వాతి హోమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరక స్వామివారి స్వాతి హోమమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి ని దర్శించుకున్నారు. ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు అధిక సంఖ్యలో మిగతా 2లో

# తహశీల్దార్ కార్యాలయంలో డ్రైవరే 'కీ'లకం..!

-ధృవీకరణపత్రాల మంజూరుకు లాగిన్ ఆయన చెంతే-ఆయన్ని కలిస్తే అన్ని పనులు ఇట్టే జరిగిపోతాయి -కారు డ్రైవర్‌తోనే భూకబ్జా సెటిల్మెంట్లు..!-వసూళ్ళ పర్వం కూడా..



**గాజువాక, మే 23 మేజర్‌న్యూస్:** గాజువాక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కార్ కు డ్రైవర్ గా పనిచేస్తున్న వ్యక్తి కార్యాలయంలోనే ఒక ఛాంబర్ లో కూర్చుని తహశీల్దార్ చేయవలసిన పనినీ ఆయనే చేస్తున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణలతో పాటు ఎటువంటి సర్టిఫికెట్ ని కావాలన్నా ఇతగాడిని సంప్రదిస్తే క్షణాల్లో సర్టిఫికెట్లు మంజూరు అవుతాయనీ పలువురు గుసగుసలాడుతున్నారు. సదరు ఎమ్మార్వో దగ్గర ఉండవలసిన లాగిన్ ఈ కారు డ్రైవర్ దగ్గరే ఉండడం విశేషం. ఎమ్మార్వో తిరస్కరించిన సర్టిఫికెట్లను గ్రేట్ టు విఆర్వోలు ఈ కారు డ్రైవర్ని మిగతా 2లో

## కొత్తూరు పంచాయతీలో

# అక్రమాలపై విచారణ

లోకాయుక్తకు ఫిర్యాదుతో అక్రమాలు బహిర్గతం

విచారణ చేపట్టిన ఇంచార్జ్

డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి



అనకాపల్లి, మే 22 , మేజర్‌న్యూస్: పంచాయితీలో అక్రమాలు జరిగాయని కోట్లాది రూపాయలు చేతులు మారాయని లోకాయుక్త కు ఫిర్యాదు చేయడంతో లోకాయుక్త అధికారుల ఆదేశాలతో కలిసి స్థానిక పంచాయతీ అధికారులు విచారణ చేపట్టారు. కొత్తూరు పంచాయతీలో కోట్లాది రూపాయలు అక్రమాలు జరిగాయని, అనధికార భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు ద్వారా లక్షలాది రూపాయలు ఇక్కడ సిబ్బంది వెనకేసుకున్నారని ఆరోపణలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి. వీటిపై చర్యలు చేపట్టాల్సిన పై స్థాయి అధికారులకు కూడా ముడుపులు ముట్టడంతో ఈ పంచాయతీ పై చర్యలకు వెనకాడుతున్నారన్న విషయం బహిరంగ విషయమే. పంచాయతీలో అక్రమాలపై దోషులకు కొమ్ము కాస్తున్న పై స్థాయి అధికారుల వలన పంచాయతీలో అవకతవకలు జరిగిన బయటకు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు .అయితే సమాచార హక్కు చట్టం సమన్వయ కర్త చింతా గోపి కొత్తూరు పంచాయతీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు .ఈ ఫిర్యాదుతో ఇంచార్జ్ డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి పంచాయతీలో జరిగిన అవకతవకలపై విచారణకు బుధవారం పంచాయతీ కార్యాలయమునకు చేరుకున్నారు. చరణాధికారి పంచాయతీ రికార్డులు అక్కడ సిబ్బందిని అడగగా పంచాయతీ కార్యాలయంలో ఉండాల్సిన రికార్డులు కార్యాలయంలో లేవని రికార్డులు మిగతా 2లో

# పక్కాగా కౌంటింగ్ ఏర్పాట్లు

ఎటువంటి పొరపాట్లు జరగకుండా రిటర్నింగ్ అధికారులు బాధ్యత వహించాలి-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లికార్జున



**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో వచ్చేనెల 4వ తేదీన నిర్వహించబోయే ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్ల విషయములో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. కౌంటింగ్ ఏర్పాట్ల పై అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి కౌంటింగ్ ఏర్పాట్లకు చేపడుతున్న చర్యలు గురించి వివరంగా తెలియజేయడం ద్వారా వారిలో ఉండే అపోహలు తొలగించాలని అన్నారు. కౌటింగ్ సెంటర్ల వద్ద సి సి కెమెరాల ఏర్పాటు, బారికేడ్ల ఏర్పాటు, కౌటింగ్ హాలులో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లకు ఐడంటిటీ కార్డుల మంజూరు గురించి రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 31వ తేది సాయంత్రం కల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ ఏర్పాటు, సెల్ ఫోన్ బద్రపరచు సెంటర్, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కౌటింగ్ విధుల కొరకు సిబ్బంది మొదటి విడత రాండమైజేషన్ ఈ నెల 25వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మిగతా 2లో

# పకడ్బందీగా పరీక్షలు

టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

**విజయనగరం బ్యూరో, మే 22, మేజర్‌న్యూస్:** ఈ నెల 24వ తేదీ నుంచి జరగనున్న పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. పదోతరగతి, ఇంటర్, ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు, డిఇఇసెట్ నిర్వహ ణపై తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షించారు. పరీక్షలకు చేస్తున్న ఏర్పాట్లను ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, మాల్ ప్రాక్టీస్ జరగకండా చర్యలు తీసుకోవాని ఆదేశిం చారు. దీనికోసం ఎంపిడిఓలు, తాశిల్దార్లతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ మిగతా 2లో



# ఆరిలోవ పోలీసుల సివిల్ 'జడ్జిమెంట్'

-భర్త ప్రమేయం లేకుండా ఇంటి తాళాలిచ్చేసిన సిబ్బంది

-కుటుంబ తగాదాల నేపథ్యంలో ఒకవైపే న్యాయం-సీపీని ఆశ్రయిస్తానంటున్న బాధితుడు

**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** భార్యభర్తల తగాదాల నేపథ్యంలో ఆరిలోవ పోలీసులు సివిల్ 'జడ్జిమెంట్' ఇచ్చేశారు. ఇరువర్గాల్ని కూర్చోబెట్టి కౌన్సెలింగ్ చేయాల్సిన పోలీసులు న్యాయం ఒకవైపే అంటూ బాధితుడ్ని రోడ్డున పడేశారు. అదేమంటే ఆమె మా మాట వినడం లేదంటూ వక్రభాష్యం చెబుతుండడం విస్తుగొలుపుతోంది. వివరాలిలా ఉన్నాయి. ఆరిలోవ కాలనీకి చెందిన అంపిల్లి రాంబాబు 2017లో హనిత అనే మహిళను వివాహం చేసుకున్నాడు. అనంతరం అదే ప్రాంతంల్లో భార్యభర్తలు ఓ ఇల్లు కొనుగోలు చేసి మూడేళ్లపాటు కాపురమున్నారు. అయితే మిగతా 2లో



## స్ట్రాంగ్ రూమ్‌లను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కల్పించిన భద్రతా చర్యలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున బుధవారం సాయంత్రం పరిశీలించారు. రోజువారీ తనిఖీలో భాగంగా పార్లమెంటు నియోజకవర్గం స్ట్రాంగ్ రూమ్ తో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను పోలీసు జాయింట్ కమిషనర్ ఫకీరప్ప, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి తనిఖీ చేశారు. ప్రతి గదికీ వేసిన తాళాలను, సీళ్లను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. భద్రతా సిబ్బంది, అధికారులు మిగతా 2లో

# సమష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ

- జీవ వైవిధ్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి- 2030 నాటికి అన్ని రంగాలకు సుస్థిర ప్రయోజనాలు అందుతాయని ఆశాభావం - విశాఖ వేదిగా అట్టహాసంగా జాతీయ స్థాయి జీవ వైవిధ్య దినోత్సవ వేడుకలు

- భాగస్వామ్యమైన జాతీయ, రాష్ట్ర స్థాయి అధికార ప్రముఖులు, అవార్డు గ్రహీతలు



**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** అన్ని వర్గాల ప్రజల సమష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ సాధ్యమవుతుందని, తద్వారా 2030 నాటికి అన్ని రంగాలకు సుస్థిరమైన పర్యాణాభివృద్ధి ఫలాలు అందుతాయని, ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ బయో డైవర్సిటీ బోర్డు తీవ్ర కృషి చేస్తోందని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు చిరంజీవి చౌదరి (ఐ.ఎఫ్.ఎస్) పేర్కొన్నారు. సుస్థిర పద్ధతిలో ప్రయోజనాలు అందించేందుకు, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాయుత చర్యలతో ముందుకెళుతోందని ఉద్ఘాటించారు. 1. జీవ వైవిధ్య పరిరక్షణ, 2. జీవ వనరుల స్థిరమైన వినియోగం, 3. అన్ని వాటాదారుల మధ్య జీవ వనరుల న్యాయమైన, సమానమైన భాగస్వామ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు నిర్దేశించుకుందన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయూ కన్వెన్షన్ హాలులో బుధవారం నిర్వహించిన జాతీయ స్థాయి జీవ వైవిధ్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు మిగతా 2లో

## తూతూ మంత్రంగా

# ఆక్రమణల తొలగింపు

-బాధ్యత మరిచిన 'రెవెన్యూ'

-పత్రికల్లో ప్రచురితమవడంతో తొలగించేందుకు వచ్చామన్న సిబ్బంది

-నెలా వారీ జీతాలు తీసుకొని.. కబ్జాలను ప్రోత్సహిస్తున్న 'రెవెన్యూ'నా..!



పరవాడ, మే 22, మేజర్‌న్యూస్:రెవెన్యూ యంత్రాంగం బాధ్యతను మరిచినట్లుంది. అక్రమణలను నియంత్రించాల్సిన సిబ్బంది.. అక్రమణలకు సంబంధించి పత్రికల్లో ప్రచురితం కావడంతోనే.. వచ్చామంటూ అక్రమణదారులకు చెబుతూ.. మీడియా వారిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం 'రెవెన్యూ' అధికారులకు ఎంతవరకు సమంజసం అనే వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు.. ఆ కబ్జా కోరల్లో చిక్కుకోవడం విశేషం. పత్రికల్లో రావడంతోనే మీ ఆక్రమణ తొలగింపునకు మేము వచ్చాం.. లేకపోతే మీరు నచ్చినట్లు కట్టుకోవచ్చు... ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవచ్చు మిగతా 2లో

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్

- ఆధ్యాత్మిక దైవచింతన మానవ మనుగడకవసరం.

**నరసన్నపేట, మే 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్, ఈ సందర్భంగా కృష్ణదాస్ ను పూర్ణకుంభముతో ఆహ్వానించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ప్రధాన అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు, మావుడూరి జగదీష్ బాబు. అనంతరము స్వామివారిని దర్శించుకున్న కృష్ణ దాస్ ను ఆలయ ప్రాంగణంలో శేష వస్త్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, బ్రహ్మోత్సవాల నిర్వహణతో ఆధ్యాత్మిక పరివర్తన కలిగి మానవుని స్వభావము భక్తి మార్గం వైపు మళ్లుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవ చింతనతో జీవించాలని, అందరికీ శుభం కలగాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండలం వైసీపీ నాయకులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ పాల్గొన్నారు. మిగతా 2లో

# ఏపీ సీఎస్‌ను మార్చాలి

-కౌంటింగ్ రోజున అక్రమాలకు కుట్ర: రఘురామకృష్ణరాజు-ఆంధ్రాలో పథకాలు పడకేశాయి: సోమిరెడ్డి

**విశాఖపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** ఏపీ సీఎస్‌ను తక్షణమే మార్చేయాలని, కౌంటింగ్ రోజున రాష్ట్రంలో అక్రమాలకు పాల్పడే అవకాశమున్నట్లు తమకు అనుమానంగా ఉందని టీడీపీ సీనియర్ నేత, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.రఘురామకృష్ణరాజు డిమాండ్ చేశారు. ఆయన్ను మారిస్తేనే రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షేమంగా ఉంటాయని, ఎన్నికల కమిషన్ కనుసన్నల్లో అధికార యంత్రాంగం పని చేయాల్సి ఉండగా..ఈసీపైనే సీఎస్‌కు అధికారమున్నట్టు కనిపిస్తోందన్నారు. విశాఖలోని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నివాసంలో టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌తో కలిసి ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. జూన్ 4తర్వాత సీఎం జగన్ ఎక్కడుంటారో తెలియదని, ఇప్పటికే లండన్ వెళ్లిన ఆయన మిగతా 2లో



## అంగరంగ వైభవంగా 'అప్పన్న' స్వాతిహోమం

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు పూర్ణహుతి లో పాల్గొన్నారు భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా స్వర్ణ కవచ అలంకరణ లో ఉన్న సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. యజ్ఞం మహా పూర్ణాహుతిలో ఆలయ అనువంశిక ధర్మకర్త చైర్మన్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ఈవో ఎస్ .శ్రీనివాస్ మూర్తి మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ

## తహశీల్దార్ కార్యాలయంలో డ్రైవరే 'కీ'లకం..!

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదించి క్షణాల్లో సర్టిఫికెట్లు మంజూరు చేయించుకుంటున్నారంటే ఇతగాడికి ఎంత విలువ ఉందో ఇట్టే అర్థం అవుతుందనీ పలువురు అంటున్నారు. సదరు తహశీల్దార్ కార్యాలయంలో ఎటువంటి ఫైళ్ళు వచ్చిన డ్రైవర్ ద్వారానే పెద్ద పెద్ద సెటిల్మెంట్లు అన్ని జరుగుతున్నాయనీ పలువురు బహిరంగంగానే చెప్తున్నారు. కారు డ్రైవర్ గా పని చేస్తున్న వ్యక్తి దర్జాగా కార్యాలయంలో ఒక ఛాంబర్ కుర్చీలో కూర్చుని తహశీల్దార్ వ్యక్తిగత ల్యాప్ టాప్ సహాయంతో ఎమ్మార్వో లాగిన్ తీసుకొని సర్టిఫికెట్లను ఇతరత పనులను చక చక చేస్తున్నారు అంటే ఇతగాడి వెనకాతల ఎవరెవరు ఉన్నారో ఇట్టే అర్థమవుతుంది. కార్యాలయానికి సంబంధం లేని వ్యక్తి ఛాంబర్ లో కూర్చుని పనులు చేస్తున్నాడు అంటే గాజువాక తహశీల్దార్ కు రోజుకు ఎంత ముడుపులు వస్తున్నాయో అర్థం అవుతుందనీ పలువురు వాపోతున్నారు. ఇటువంటి వారు కార్యాలయంలో ఉండటం వలన ప్రభుత్వ భూములు రక్షించవలసిన తహశీల్దార్ భూ కబ్జాలను ప్రోత్సహిస్తూ భూ కబ్జాదారుల నుంచి కారు డ్రైవర్ తో సెటిల్మెంట్లు చేస్తున్నారని ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఏసీబీ అధికారులు, ఉన్నత అధికారులు గాజువాక తాసిల్దార్ కార్యాలయంపై విస్తృత తనిఖీలు చేసి మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, కోరుతున్నారు

## అక్రమాలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తున్నామని ఇక్కడ సిబ్బంది డిఎల్పిఒకు చెప్పడంతో డి ఎల్ పి ఓ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే రికార్డులు తన ముందు పెట్టాలని ఆదేశించారు .మరోవైపు పంచాయతీలో ఎటువంటి అనుమతులు లేకుండా పలు బహుళ అంతస్తుల నిర్మాణాలు జరిగాయని వాటిపై పూర్తి వివరాలు ఆర్.టి.ఐ ద్వారా సమాచారం పూర్తిస్థాయిలో ఇవ్వకుండా తాత్సారం చేసిన దానిపై ఫిర్యాదు అందిందిఅని అన్నారు. వీటికి సంబంధించి ఎటువంటి రికార్డులు పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో లేవని అన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా రికార్డులు వస్తాయని బదులు ఇచ్చారని అన్నారు. వీటిపై విచారణ కొనసాగుతోందని రికార్డుల కోసం నిరీక్షిస్తున్నామని డి ఎల్ పి ఓ మూర్తి తెలిపారు. పంచాయతీ అధికారుల పనితీరుపై ఇన్చార్జి టిఎల్పిఓ మూర్తి అసహనం వ్యక్తం చేస్తూ మేజర్ పంచాయతీ అయినప్పటికీ నిబంధన పాటించకపోవడం, రికార్డులు అందుబాటులో లేకపోవడం పంచాయతీలో జరుగుతున్న కార్యక్రమాలపై అవగాహన లేకపోవడం ఏమిటని ఇక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. జిల్లాలో ఏ పంచాయతీలోని అక్రమాలు ఆక్రమణలు కొత్తూరు పంచాయతీల జరగలేదని ఇక్కడ పంచాయతీలో అవకతవకులపై తరచూ ఫిర్యాదులు రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. పంచాయతీ కార్యాలయానికి విచారణకు వచ్చిన ఇంచార్జ్ డి ఎల్ పి ఓ మూర్తికి పంచాయతీ వార్డు సభ్యులు కలిసి పలు అంశాలపై ఫిర్యాదులు చేశారు. కొంతకాలం క్రితం పంచాయితీలో మోటార్ల కొనుగోలు కోసం నగదు డ్రా చేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని దీనిపై ఫిర్యాదు చేసిన క్రమశిక్షణ చర్యలు మాత్రం లేవని అంటూ నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీలో విద్యుత్ లైట్ల పేరుతో లక్షణాల దుర్వినియోగం అవుతూ ఉంటే చూస్తూ ఊరుకుంటున్నారని పై అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వార్డు సభ్యులు తాడి శ్రీనివాస్ చక్రవర్తి దొడ్డి రమణ సతీష్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. పంచాయతీలో జరుగుతున్న నిర్మాణాలపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు .పలువురు విచారణ అధికారి ముందు అనేక అక్రమాలపై ఫిర్యాదులు చేశారు .వీటన్నింటిపై సమగ్ర విచారణతో బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానని ఇన్చార్జి డి ఎల్ పి ఓ మూర్తి విలేకరులకు తెలిపారు

## పకడ్బందీగా పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

రెండవ విడత రాండమైజేషన్ జూన్ 2వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఈ నెల 27వ తేదిన ట్రైనింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సమయానికి ఒక నిమిషం ముందు వరకు వచ్చే పోస్టల్ బ్యాలెట్ సమాచారం పొందడం, హొూమ్ ఓటింగ్, తదితర వివరాల పై అధికారులకు సూచనలు జారీ చేశారు.

ఈ సమావేశంలో జి వి ఎమ్ సి కమిషనర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జి వి ఎమ్ సి ఎడిసి కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, కె భాస్కర్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆరిలోవ పోలీసుల సివిల్ 'జడ్జిమెంట్'

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగ రీత్యా ఇబ్బందులు తలెత్తడంతో్ష& రాంబాబు జ్ఞానాపురం ప్రాంతంలో అద్దెంటిని తీసుకుని ఆరిలోవలోని ఇంటిని అద్దెకిచ్చేశాడు. ఇదిలా ఉంటే గతేడాది ఆగస్టులో భార్యభర్తలిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో హనిత తన పిల్లల్ని తీసుకుని ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అంతేకాకుండా రాంబాబుతో పాటు ఆయన తల్లిదండ్రులపైనా గత మార్చిలో దిశా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు..కొన్నాళ్ల పాటు ఇరువురూ ఆరిలోవలో ఉన్న ఇంట్లో ఉండాలని కౌన్సెలింగ్ చేశారు. నెల తర్వాత వస్తానని చెప్పగా అంగీకరించారు. చెప్పినట్టుగానే నెల తర్వాత ఆరిలోవలోని ఇంటికి రాంబాబు వెళ్లగా ఆ ఇంటికి తాళం వేసి ఉంది. తాళం అడగ్గా ఆమె వైపు వారంతా నిరాకరించారు. తాళం పగులగొట్టాలని స్థానికులు సూచించడంతో రాంబాబు అలాగే చేశాడు. ఆ తర్వాత ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యులు వచ్చి గొడవకు దిగారు. అనంతరం వారంతా కలిసి ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఇంట్లో నుంచి వెళ్లిపోవాల్సిందే

హనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ ఎస్ఐ మాట్లాడి వెంటనే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ రాంబాబును హెచ్చరించారు. ఇదేం న్యాయం అని, తన పేరిట ఉన్న ఇంట్లో నుంచి తననే వెళ్లిపోవాలని పోలీసులు చెబుతుండడం ఎంత వరకు సబబు అని రాంబాబు ప్రశ్నించినా పోలీసులు ఆయన్ను పట్టించుకోవడం లేదు. కుటుంబ తగాదాలకు సంబంధించి కేసు నడుస్తున్నా దానికి, దీనికి సంబంధం లేదని చెబుతున్నా కూడా స్టేషన్ సిబ్బంది వినడం లేదు. అంతేకాకుండా హనిత తన ఇంటి పట్టాల్ని, తాళాల్ని కూడా పుట్టింటికి తీసుకెళ్లిపోయిందని రాంబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. భార్యభర్తల్ని కలపాల్సిన పోలీసులు ఇలాంటి జడ్జిమెంట్ ఇవ్వడంతో తాను అనాథన్కెపోయి ఇలా రోడ్డుపైనే నిద్రించాల్సి వస్తోందని ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు న్యాయం చేయకపోతే తాను పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయిస్తానన్నాడు.

## స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం ఓట్ల లెక్కింపు రోజున మీడియాకు ఫలితాల వివరాలను అందించేందుకు గాను మీడియా సెంటర్ ఏర్పాటు చేయనున్న క్రమంలో సంబంధిత భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నుంచి ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందించేందుకు గాను తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఏర్పాట్లు చేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారికి సూచించారు.

# పకడ్బందీగా పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని, సమీపంలోని జెరాక్స్, నెట్ సెంటర్లను మూసి వేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల స్ట్రాంగ్ రూములవద్ద పటిష్ట భద్రత కల్పించాలని, వాటిని తరలించేటప్పుడు తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాలను ముందుగానే తనిఖీ చేసి, అన్ని వసతులూ కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు, అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఆయా ప్రభుత్వ శాఖలు కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ ఎన్. ప్రేమ్‌కుమార్, ఆర్ఐఓ ఎం.ఆదినారాయణ, డివిఇఓ ఎస్.భీమశంకర్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిఇసి సభ్యులు ఎం.సత్యనారాయణ, కె.అప్పారావు, ఎన్.రామకృష్ణ, అసిస్టెంట్ కంట్రోలర్ టి.సన్యాశిరాజు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

24 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్ష ఉదయం 9.30కి మొదలై మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతుంది. మొత్తం 4210 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 2482 మంది బాలురు, 1728 మంది బాలికలు ఉన్నారు. వీరికోసం జిల్లా వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాలకు 19 మంది ఛీఫ్ సూపరింటిండెంట్‌లను, 19 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, 185 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు.

24న డిఇఇ సెట్

ఈ నెల 24వ తేదీన డిఇఇ సెట్ జరుగుతుంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరిగే ఈ పరీక్ష కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో, స్థానిక జెఎన్‌టియు జంక్షన్ సమీపంలోని సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిర్వహిస్తారు. మొత్తం 256 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు.

24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

ఈ నెల 24 నుంచి 31 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు 14,904 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 7927 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం 42 పరీక్షా కేంద్రాల్లో, మొదటి సంవత్సర పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు, రెండో సంవత్సర పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు జరుగుతుంది. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, మరో అదనపు ఛీఫ్ సూపరింటిండెంట్‌ను నియమించారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, 500 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

జూన్ 1 నుంచి ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ

ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 1 నుంచి 8 వరకు జరుగుతాయి. ఆయా తేదీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటలు వరకు జరిగే ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పదోతరగతి పరీక్షలకు 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 548 మంది రాయనున్నారు. ఇంటర్ పరీక్షలకు 3 పరీక్షా కేంద్రాల్లో 664 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, ఒక డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు, 65 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీరికి ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 10 నుంచి 12 వరకు జరుగుతాయి.

# సమష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ

(మొదటి పేజీ తరువాయి)

అన్ని స్థానిక సంస్థల స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీల ద్వారా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జాతీయ స్థాయిలో– జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, రాష్ట్ర స్థాయిలో – ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు, స్థానిక స్థాయిలో – బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలు పని చేస్తున్నాయని వివరించారు. జీవవైవిధ్య పరిరక్షణ ఆవశ్యకత, స్థిరమైన వినియోగంపై అవగాహన పెంచడానికి ప్రజలు, విద్యార్థులు, వివిధ వర్గాల వారి ప్రమేయం, భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం మే 22న జీవ వైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. "ప్రణాళికలో భాగస్వామ్యం అవ్వండి" అనే అంశం ఆధారంగా ఈ సంవత్సరం రెండు రోజుల జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాలకు సుస్థిర ప్రయోజనాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి వెల్లడించారు. సంప్రదాయ జ్ఞానం... ఆధునికతకు అనుసంధానం కావాల్సిన ఆవశ్యకత ఉందని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. జీవ వైవిధ్యంలో విశాఖపట్టణం ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుందని, ఇక్కడ ఎన్నో అవకాశాలు, సహజ వనరులు ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి చిరంజీవి చౌదరి వివరించారు.

ఏయూలో బయో డైవర్సిటీ పార్కు : ఏయూ వీసీ ప్రసాదరెడ్డి

రాబోయే 50 ఏళ్లలో సమాజంలోని అన్ని రంగాల, వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏయూ ప్రధాన కేంద్రంగా బయో డైవర్సిటీ పార్కును నెలకొల్పుతున్నామని ఆ దిశగా ఇప్పటికే పలు చర్యలు చేపట్టామని ఆంధ్రా యూనివర్శిటీ వీసీ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బోటనీ, జువాలజీ, మెరైన్ లివింగ్ డిపార్ట్మెంట్ల సహకారంతో ఏయూ పరిసరాల్లో పచ్చదనానికి, పర్యావరణ పరిరక్షణకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ఏపీ స్టేట్ బయో డైవర్శిటీ బోర్డు మెంబర్ సెక్రటరీ బీవీఏ కృష్ణ మూర్తి, విశాఖపట్టణం జిల్లా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఎస్. శ్రీకాంత్ నాథ్ రెడ్డి, జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ ప్రతినిధి ప్రొ. హంచినల్ రాయప్ప రామప్ప, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ వీసీ టి. జానకీరామ్ కార్యక్రమంలో భాగంగా ప్రసంగించారు. జీవ వైవిధ్య పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. మానవ ప్రేరేపిత నష్టాలను నివారించి... సుస్థిర ప్రయోజనాలను అందుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా అతిథులందరూ అక్కడ వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శించారు. వేడుకల్లో భాగంగా వివిధ రకాల పుస్తకాలను, బ్రోచర్లను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు, ధృవీరణ పత్రాలు అందజేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో అనంత్ శంకర్, జ్యూ క్యురేటర్ నందినీ సలారియా, రాజమండ్రి సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ రాహుల్, ఉత్తరాంధ్ర జిల్లాల ఫారెస్ట్ డిపార్ట్మెంటు అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎస్‌ను మార్చాలి

(మొదటి పేజీ తరువాయి)

5న బెంగళూరు వెళ్లిపోతారని, లండన్‌లో కూడా వ్యాపారంతో పాటు వైద్యం చేయించుకుంటున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. 175కు 175వైసీపీ సీట్లు అంటూ మంత్రి సత్తిబాబు చెబుతుండడంపై అందరూ నవ్వుకుంటున్నారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో వైవీ సుబ్బారెడ్డి, సత్తిబాబు మాటల్నెవరూ నమ్మడం లేదన్నారు. అంకెలు, లెక్కలు, ప్రజాభిప్రాయాన్ని బట్టే తాను మాట్లాడుతున్నానని, ఏపీలో కూటమి గెలుపు తథ్యమని ఆర్ఆర్ఆర్ అన్నారు. జె బ్రాండ్ మద్యం సొమ్మంతా సొంత నొక్కుడుకే సరిపోయిందని రఘురామ ఆరోపించారు. ఐప్యాక్ టీం ఓ డ్రామా కంపెనీ అన్నారు. పోలింగ్ బూత్‌లో అరాచకం సృష్టించిన ఎమ్మెల్యే పిన్నెల్లిని డిస్క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. గంటా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని భావించే జగన్ విదేశాలకు చెక్కేశారని, కూటమిదే విజయమన్నారు. పోలింగ్‌లో కూటమికి వన్‌సైడ్‌గా ఓటేశారని స్పష్టం చేశారు. జూన్ 9న మూడోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఖాయమన్నారు.

పథకాలేవీ: సోమిరెడ్డి

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ మాట్లాడతూ ఏపీలో పథకాలన్నీ పడకేశాయని ఎద్దేవా చేశారు. వ్యవసాయ, ఆరోగ్యశాఖలెక్కడున్నాయో తెలియదన్నారు. కూటమికి 125సీట్లు గ్యారెంటీ అన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి తనకు వైద్య పరీక్షలు చేయించాలనుకుంటున్నారని, బుధవారం సాయంత్రం తాను బెంగళూరు నుంచి తిరిగొచ్చేస్తానని, ఎవరొచ్చినా పరీక్షలకు సిద్ధమేనని సవాల్ విసిరారు. జగన్ ఎన్ని సీట్లు వస్తున్నాయో చెబితే ఐ ప్యాక్ టీం చప్పట్లు కొడుతోంది.. కానీ వైసీపీకి ఎన్ని సీట్లొస్తాయో చెప్పాల్సింది ఐ ప్యాక్ టీం కదా అని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, భీమిలి టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

# తూతూ మంత్రంగా ఆక్రమణల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఇది పరవాడలో రెవెన్యూ సిబ్బంది ఆక్రమణదారులతో మాట్లాడిన తీరు విస్మయం కలిగిస్తోంది. మండల కేంద్రమైన పరవాడలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వాటిని రెవెన్యూ అధికారులు రక్షించాలి అంటూ దినపత్రికలలో వార్తలు రావడంతో రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగింపు కోసం వీఆర్వోను రెవెన్యూ సిబ్బందిని ఆక్రమణల ప్రదేశానికి పంపించారు. అయితే అక్కడ ఆక్రమణలు నిలుపుదల చేయమని, అనుమతులు మంజూరు చేసే వరకు నిర్మాణాలు చేపట్ట వద్దని అంటూ తూతూ మంత్రముగా తొలగింపు పనులు సిబ్బంది చేపట్టారు. మరోవైపు గతంలో ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకున్న వారి వద్దకు వెళ్లి మీ ఇల్లులు కూడా తొలగిస్తామని అంటూ రెవెన్యూ సిబ్బంది హెచ్చరిస్తూ కేవలం దినపత్రికలలో వార్తల రావడంతోనే ఆక్రమణ తొలగింపుకు తాము వస్తున్నామని ముందుగానే వారికి సందేశం పంపించారు. దీంతో రాజకీయ జోక్యం ఏర్పడి పరవాడలో హడావుడి నెలకొంది. ప్రభుత్వ భూములు రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ తీరు మార్చుకోకుండా ఆక్రమణదారులకే వంతపాడడంతో ఆక్రమణదారులు ,పత్రికా విలేకరులతో గొడవలకు దిగుతున్నారు. ప్రభుత్వ భూములు రక్షించాలని పత్రికలు వార్తలు రాస్తాయి తప్ప వాటిని నిలుపుదల చేయమని కానీ కొనసాగించమని కానీ ఏ పత్రికలో చెప్పవు. రెవెన్యూ సిబ్బంది మాత్రం పత్రికల పేరుతో ఆక్రమణదారులను భయపించి లక్షలాది రూపాయలు కాజేస్తున్నారని ఆరోపణలు ఇక్కడ వినిపిస్తున్నాయి. నిరుపేదలు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే పరవాలేదు కానీ అన్నీ ఉన్న వారు ఆక్రమణలకు పాల్పడడంతోనే వాటిని రక్షించాలంటూ ప్రజా సంఘాలు వారు మార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు వీటిపై అధికారులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కింద స్థాయి లో కొందరు సిబ్బంది అవినీతి కారణంగా ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని తరచూ ప్రజలు తాసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ప్రజల ఫిర్యాదులపై తూతూ మంత్రంగా తొలగింపులు చేపట్టి పై అధికారులకు ఆక్రమణ తొలగించామని లేఖలు రాసి అంతటితో విషయాన్ని వదిలేస్తున్నారు. రెవెన్యూలో జరుగుతున్న భూ మాయపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వీటిని రక్షించడానికి తగిన చర్యలు చేపట్టడానికి జిల్లా కలెక్టర్ తగిన విచారణ జరిపించి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో అందుబాటులోకి ఆధునిక వైద్య పరికరాలు

### వైఎస్సార్ కింద రూ.1.22 కోట్ల ఆర్థిక సాయం అందించిన హెచ్.పి.సి.ఎల్.

**విశాఖపట్నం, మే 23 మేజర్‌న్యూస్:** రోగులకు మరింత నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలందించే క్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు సీఎస్సార్ కింద హెచ్.పి.సి.ఎల్. కంపెనీ రూ.1.22 కోట్ల ఆర్థిక సాయాన్ని విశాఖపట్టణం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు అందించింది. ఈ మొత్తంతో సమకూరిన ఆధునిక





వైద్య పరికరాలను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున చేతుల మీదుగా ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకొచ్చారు. నిపుణుల సూచనల మేరకు ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేసిన ఫాకో మెషిన్, ల్యామిరా 300 స్టాండర్డ్‌మైక్రోస్కోప్ లు, హంఫెరీ విజువల్ ఫీల్డ్ అనలైజర్ తదితర పరికరాలు ఇక నుంచి రోగులకు అందుబాటులో ఉండనున్నాయి. కార్యక్రమంలో భాగంగా వైద్య పరికరాల పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి ప్రయోజనాలను, వినియోగ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వి. మీనాక్షి, ఆప్తమాలజీ విభాగాధిపతి డా. టి. జ్యోతిర్మయి, ఏఎంసీ ప్రిన్సిపాల్ డా. జి. బుచ్చిరాజు, హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. రతన్ రాజ్, చీఫ్ జనరల్ మేనేజర్ జి. కిరణ్ కుమార్ ఇతర వైద్యాధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగు నేలతల్లి బాగు కార్యక్రమం




**మాడుగుల, మే 22, మేజర్‌న్యూస్:** మండలంలోని ముకుందపురం గ్రామంలో నవధాన్యాల సాగు నేలతల్లి బాగు కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 4150 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నవధాన్యాలు 18నుంచి 30 రకాల విత్తనాలు రైతులు పోలాల్లో మే నెలలో ప్రణాళిక సిద్ధం చేసి విత్తనాలు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి వేయించడం జరిగింది. 45 రోజులు తరువాత భూమిలో కలియ దున్నాలని వివరించారు. ఈవిధంగా వేయించడం వలన భూమిలో ఖర్బన శాతం పెరుగుతుందని, భూమిలో, సూక్ష్మజీవులు పెరుగుతాయి, మొక్కలకు కావలసిన అన్నిరకాల పోషకాలు భూమికి అందుతాయని చెప్పారు. పంటలకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది, పురుగులు తెగుల్లును తట్టుకునే శక్తి పెరుగుతుందని, నేల ఆరోగ్యంగా ఉంటుంది, మంచి ఆరోగ్యాకరమైన పంటలు పండుతాయని మండల ఇన్‌చార్జ్ గండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్స్ ప్రకాష్, హేమ సుందర్, నాగమణి, గోవిందమ్మ, నాగేశ్వరరావు, వరలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బా పూలె బాలికల పాటశాల ప్రవేశాలు మే 25న ప్రిన్సిపాల్ విజయకుమార్

**లక్కవరపుకోట, మే 22, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట కేంద్రంగా పని చేస్తున్న కొత్తవలస జ్యోతి బా పూలె బి సి బాలికల పాటశాల లో 5వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్ష లో మెరిట్ సాధించిన విద్యార్థినీలకు ఈ నెల ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో తెలిపారు సెలెక్ట్ అయిన వారి పేర్లు జ్యోతిబా పూలె స్కూల్ వెబ్సైట్ లోను పాఠశాల నోటీసు బోర్డు లో పెట్టడం జరిగింది అని అన్నారు అర్హత సాధించిన విద్యార్థినీల తల్లి దండ్రులు 25 మే 10 గంటలకు జమ్మదేవి పేట స్కూల్ కి టి సి ర్యాంక్ కార్డు కులం ఆదాయ ధ్రువపత్రాలు తో పిల్లల్ని తీసుకు రావాలని అన్నారు.

## కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్‌కు ఎంపికైన వారు 26 మంది



**వంగర, మే 22, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని మెట్ట మగ్గూరు గ్రామంలో రామమందిరం వద్దను ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం నాడు రాగోలు జెమ్స్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ అప్పల కొండ కళ్ళ పరీక్షలు చేశారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నకు 66 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 26 మంది కళ్ళ ఆపరేషన్ లకు ఎంపికయ్యారు.హాజరైన 66 మంది కళ్ళ పేషంట్లకు వీరికి వివిధ రకాల కళ్ళ పరీక్షలు డాక్టర్ చేశారు.ఇందులో 26 మంది కళ్ళ ఆపరేషన్ కు ఎంపిక చేశారు. వీరిని జేమ్స్ హాస్పటల్ కు రిఫర్ చేసినట్లు డాక్టర్ అప్పల కొండ తెలిపారు.ఆపరేషన్ కు ఎంపిక కానివారికి అవసరమైన మందులను డాక్టర్ అప్పల కొండ పేషెంట్లకు అక్కడే అంద జేశారు. అపరేషన్ కు ఎంపికైన పేషంట్లను జేమ్స్ హాస్పటల్ కు హాస్పటల్ బస్సులో తరలించి నున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పలకొండ, కంటిపరీక్షలకు వచ్చిన పేషంట్లు, పి అర్ ఓ వై.కన్నారావు,ఆశావర్కర్ బంకురు రమ గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.ఈకార్యక్రమంమగ్గూరు గ్రామానికిచెందిన జి.కె.నాయుడు ఆద్వర్యం లో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.

## గ్రంధాలయంలో పుస్తక పఠనం కార్యక్రమం




**గొలుగొండ, మే 22, మేజర్‌న్యూస్:** గొలుగొండ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా పుస్తక పఠనం, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు త్రిమూర్తులరెడ్డి హాజరై మాట్లాడుతూ సైన్స్ విషయంలో అందరూ జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా గొలుగొండ ఏఎన్ఎం లక్ష్మీ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



**గొలుగొండ, మే 22, మేజర్‌న్యూస్:** మండలంలోని జోగుంపేట రైతు భరోసా కేంద్రంలో బుధవారం సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలను మండల వ్యవసాయాధికారి సుధారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగ, జనుము కిలో విత్తనం రూ.88 కాగా సబ్సిడి 50 శాతం పోను రైతు రూ.44మాత్రమే చెల్లించాలన్నారు. పిల్లిపెసర విత్తనం కిలో రూ.134 కాగా సబ్సిడి 50 శాతం పోను రైతు రూ.67లు మాత్రమే చెల్లించాలని చెప్పారు. వరి విత్తనాలు కూడా జూన్ నెలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే ఇన్‌చార్జ్ సత్యవేణి, మాజీ సర్పంచ్ చిటికెల వరహాలబాబు, రైతులు పాల్గొన్నారు.

## గ్రంధాలయమును సద్వినియోగం చేసుకోవాలి

**లక్కవరపుకోట, మే 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో గల ప్రభుత్వ శాఖా గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంధాలయ అధికారిని మేరీ నిర్మల అన్నారు బుధవారం జరిగిన వేసవి శిక్షణా శిబిరం ఆమె అద్వర్యం లో జరిగింది ఈ సందర్బంగా విద్యార్థులు నీతి కథలు నేర్చుకువడం తో పాటు వివిధ గేమ్స్ పేపర్ క్రాఫ్ట్ నేర్చుకున్నారు ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ ఎల్ కోట గ్రంధాలయం లో అన్ని తరగతుల పాటకులకు విద్యార్థులకు ఉపయోగ కరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అలాగే ఉద్యాగాలకోసం ప్రిపేర్ అయ్యేవారికి కావాల్సిన పుస్తకాలు తో పాటు రీడింగ్ రూమ్ అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు ఇంటర్ నెట్ కూడా అందుబాటులో ఉందని అన్నారు కనుక గ్రంధాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అచ్యుతాపురం జంక్షన్లో కొత్త లైట్లు

## చొరవ చూపించిన స్థానిక సిఐ ఎమ్.బుచ్చిరాజు



అచ్యుతాపురం మే 22 మేజర్ న్యూస్: మండలంలో అచ్చుతాపురం జంక్షన్లో సోమవారం రాత్రి నుంచి స్థానిక సిఐ ఎమ్.బుచ్చిరాజు చొరవతో హైమాస్ట్ లైట్లుతో వెలుగును నింపింది.ప్రత్యేక ఆర్థిక మండలి ఎస్ ఇజెడ్ కారణంగా అచ్చుతాపురంలో భారీగా ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది.రాత్రి సమయంలో కూడా పెద్ద పెద్ద వాహనాలు అచ్చుతాపురం జంక్షన్లో నుంచే సెజ్ కు వెలుతుంటాయి దీంతో ఏపిఐఐసిక అచ్చుతాపురం నుంచే సెజ్ వరకు నాలుగు రోడ్ల నిర్మాణం జరిగింది.ఈ రోడ్డు లో హైమాస్ట్ లైట్లు అప్పుడులో ఏర్పాటు చేశారు.అయతే ఈ లైట్లు సుమారుగా 2,3 సంవత్సరాల నుంచి కాంతిని ఇవ్వలేక పోయాయి.దీని వలన రాత్రి వేళల్లో డ్యూటీ విదులు నిర్వహించే పోలీసులకు రాత్రి వేళల్లో ట్రాఫిక్ కంట్రోల్ చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారు.ఇది గమనించిన స్థానిక సిఐ ఎమ్.బుచ్చిరాజు చోరవ తీసుకొని జంక్షన్లో కొత్త లైట్లు వేయంచడంతో సోమవారం నుంచి జంక్షన్ వెలుగును నింపుయి.స్దానికులు సీఐ ఎమ్.బుచ్చిరాజును అభినందనలు తెలుపుతున్నారు.

# గ్రంథాలయంలో కట్చిప్ పోటీలు.




**డుంబ్రిగుడ మే 22 మేజర్ న్యూస్:** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో బుధవారం కట్చిప్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో సుమారు 20 మంది చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం గ్రంధాలయ శాఖ అధికారిని ఎస్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పోటీల్లో కూడా పాల్గొనన్నారు. దీనివల్ల విద్యార్థులు కూడా ఉత్సాహంగా ఉండి చదువుల్లో మంచి దృష్టి కనబడటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర.




**డుంబ్రిగుడ, మే 22. మేజర్ న్యూస్:**-సామాజిక సేవ దృక్పథంతో అరకులోని యూనిట్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర చెప్పారు.యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద అంజోడ, బొందుగూడ గ్రామ బురిడీ జోసప్, కిలో జగత్రమ్, కీల్లో బసంతి కి తల్లి పాలు అందక తల్లి,దండ్రులు పాలు డబ్బాలు కొనలేని ఆర్థిక పరిస్థితులో ఇబ్బంది పడుతున్న వారికి బుధవారం అరకులోని చారిటీ ట్రస్ట్ కార్యాలయంలో ఉచితంగా పాల డబ్బాలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీ చిన్నారీలకు దద్దత తీసుకొని ఏడాది పాటు ఉచితంగా పాలడబ్బాలు అందిస్తున్నారని చెప్పారు. తల్లి పాలు అందని అనేక మంది చిన్నారులకు ఉచితంగా పాలడబ్బలు అందిస్తున్నారని, అనేక సేవ కార్యక్రమాలను చేస్తూ ఆదివాసీ చిన్నారిలకు మరింత సేవలు అందించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నీలి జోష్ఫిన్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గ్రామ ఆశ, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయంలో విజ్ఞాన వేసవి శిబిరాలు



. అచ్యుతాపురం మే 22 మేజర్ న్యూస్..స్దానిక గ్రంథాలయంలో బుధవారం అచ్యుతాపురం శాఖా గ్రంధాలయంలోవిజ్ఞాన వేసవి శిబిరాలలో హాజరైన విద్యార్థులకు అచ్యుత స్కూల్ నుండి తెలుగు టీచర్ మాధవి గ్రందలయ అధికారిని డి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యాకరణ పై బోధిస్తూ అచ్చులు హల్లులు కూడా పిల్లలకి వివరించడం జరిగినదిపిల్లలు యొక్క మేధాశక్తి పరిశీలించుట కొరకు వారిచే అచ్చులు హల్లులు విభజించి చెప్పించడం కూడా జరిగినది అనంతరం వచ్చిన పిల్లలకు స్వీట్లు బిస్కెట్ ప్యాకెట్లు పెంచడం అయినది

# ఘనంగా కన్యకా పరమేశ్వరి ప్రతిష్ఠా శత జయంతి ఉత్సవాలు

అనకాపల్లి, మే 22, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలలో భాగంగా వైశాఖమాసం4వ పౌర్ణమి బుధవారం సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహంతో నగర సంకీర్తన, గోపూజ, ప్రదక్షిణలు,అమ్మవారికి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నవకలశ స్నపనము, కార్యక్రమము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదములు ఘనంగా నిర్వహించారు. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి శాంతి హెూమం





నిర్వహించారు. శంకరాచార్య విరాజిత సౌందర్యలహరి హైదరాబాద్ వారిచే కొండూరి పద్మావతి ఉపన్యాసం భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు,

కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కింతాడలో టిడిపి ఓటర్లు వైఎస్సార్సీపీకి అనుకూలం

## ... టిడిపి నాయకులే దీనికి నిదర్శనం.

కే కోటపాడు, మే 22, (మేజర్ న్యూస్)మండలం లో కింతాడ పంచాయితీలో టిడిపి ఓట్లకు ఆపార్టీ నాయుకులే గండి కొట్టారని జోరుగా ప్రచారం జరుగుతుంది. ప్రత్యర్థుల ఓటమికి పాటు పడవలసిన సొంతపార్టీ నాయికులే అభ్యర్థి ఓటమికి పనిచేయడమే లక్ష్యంగా, పనిచేసిన కొందరు నాయుకులు ఓట్లు ట్రాన్స్ ఫర్ విధానాన్ని అవలంభించి ప్రత్యర్థి గెలుపున కు సహరించారని , ఆ నోట ఈనోటా ఓటర్లు చెప్పుకోవడం జరుగుతోంది ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యన్నారాయణ ఇక్కడి నాయకులను నమ్ముకొని ఆఖరి అవకాశంగా మాడుగులకు రావడ జరిగిందనీ ఆయన వెనుకే తిరిగి వెన్నుపోటు రాజకీయాలు నడిపే కొంతమంది నాయుకుల మోసానికి పాల్పడితే ఫలితం తారు మారు అయితే ఏంటి పరిస్థితి అన్న సందేహం పార్టీ వర్గా ల్లో మొదయ్యిందిపంచాయితీలో కొంత మంది దేశం పార్టీ నాయుకులకూ భారీ నజరాలు అందడముతో భారీ స్థాయిలో ఓటు ట్రాన్స్ ఫర్ అయ్యిందని ,దాని మూలాంగానే కింతడా పంచాయితీలో మెజారిటీ మాదేనని వైసిపి నాయుకులు పందాలు కాసెందుకు సిద్ధమవుతున్నారని అక్కడి ప్రజల్లో వినబతుంది.ఈనెల నాలుగున బూతుల వారీగా ప్రతిగ్రామానికి లెక్కింపు వుండటంతో మెజార్టీ తగ్గితే వ్యతిరేకంగా పనిచేసే వారిని కనిపెట్టడము సులభం అవుతుందని దేశం పార్టీ వర్గాలు చెపుతున్నాయి ,నియోజకవర్గంలో అంతట ఇదే పరిస్థితి వుంటే ఇక్కడ నాయుకులను నమ్మి పోటికి దిగిన అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి భవితవ్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సి ఉంది.

# కొత్తూరు గ్రామంలో తాగునీటి సమస్య



దేవరాపల్లి, మే 22 మేజర్ న్యూస్ : మండలంలోని చింతలపూడి పంచాయతీ పరిధిలోని శివారు గ్రామమైన కొత్తూరు గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. తాగునీటి కుళాయిలుమరమ్మతులకు గురి కావడంతో ఇబ్బందులుపడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# బాధ్యత మరిచారు.. లంచాల బాట పట్టారు

## - మత్స్యశాఖ అధికారులపై సిపిఎం ఆరోపణ

దేవరాపల్లి, మే 22 మేజర్ న్యూస్ : మండలంలోని అక్రమ చేపలు చెరువుల పెంపకం దార్లును ఆరికట్టడంలో సంబంధించిన అధికారులు బాధ్యత మరిచి పూర్తిగా లంచాల బాట పట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న పేర్కొన్నారు. బుధవారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. దేవరాపల్లి మండలంలోని కోత్తపెంట, ములకాలపల్లి, మామిడిపల్లి,కలిగోట్ల, మారేపల్లి,చేనులపాలెం, దేవరాపల్లి, పెదనందిపల్లి, తారువ తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యాటించి అక్రమ చేపలు చెరువులను పరిశీలించిన అనంతరం అయిన మాట్లాడారు. దేవరాపల్లి మండలంలోని ఏటువంటి అనుమతులు లేకుండా దాదాపుగా వెయ్యి ఎకారాల్లో అక్రమ చేపలు చేరువులు వ్యాపారం జరుగుతుందని తెలిపారు ఈచేరువుల అన్ని ఇతర జిల్లాలకు చేందిన వ్యపారస్తులు దేవరాపల్లి మండలోని రైవాడ నీళ్ళు అనువుగా ఉండడంతో రైతులకు డబ్బులు అశచూపించి భూములు లీజులకు తీసుకోని చేరువులు తవ్వకాలు చేపాట్టారని తెలిపారు,ఈచేపలు పెంపకం కోరకు మేతగా చనిపోయిన పసుమాంసం చీకెన్ గోర్రేలు మేకలు వ్యర్థాలను మరియు బ్రాండేక్సు లాంటి కంపి క్యాంటీన్ లో వ్యర్థాలను తీసుకు వచ్చి చేపలకు మేతగా వేస్తున్నారని తెలిపారు దీని వలన చేపలు తినే వారికి తీవ్రమైన రోగాలు కెన్సర్ వంటి భయంకర మైన వ్యాదులు వస్తున్నాయని తెలిపారు దీంతోపాటు చేరువులు ప్రక్కనే ఉన్న పసువులు పాకలు కళ్ళాలు తో పాటు చేరుల్లో వ్రుదా నీటిని పోలాల్లోకి వదిలి పెడుతున్నారని దీని వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,రైవాడ రిజర్వేయరు





నుండి రైతులకు అంద వలసిన నీళ్ళను చేపలు చేరువులకు వాడుకుంటు రైతులు పోలాలకు కోన్ని సందర్భాల్లో నీళ్ళు లేకుండా చేస్తున్నారని ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితికి పాల్పడుతున్నప్ప టికి స్తానిక రాజకీయ నాయకులకు భయపడి రైతులు నోరు మేదపడం లేదన్నారు గతంలో రెవెన్యూ పోలీసు పీసరింగ్ విజిలెన్స్ అదికారులు పట్టుకొని కేసులు పెట్టె వారని ప్రస్తుతం వారు కూడా పట్టించుకోవడం లేదన్నారు,దీనిపై 26/2/2024 న జిల్లా కలెక్టర్ వారికి పిర్యాదు చేయడంతో పీసరింగ్ అదికారులు చేపలు పెంపకం దార్లుకు నోటిసులు ఇచ్చి మామ్మూళ్ళో తీసుకోనీ చేతులు దులుపుకోని మాముళ్ళు కక్కుర్తి పడి పూర్తిగా బాధ్యత మరిచారని తెలిపారు దీని వలన అక్రమ చేపలు పెంపకం దార్లు మరింతగా,బరితెగింపుకు,పూను కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేసారు ఇతర జిల్లాల్లో ఇటువంటి పెంపకాలను వ్యతిరేఖించడంతో మన జిల్లాలోని ఇక్కడ రైతులకు డబ్బులు అశ చూపించి భూములు లీజులకు తీసుకోని,అక్రమంగా చేపలు చేరువులు తవ్వకాలు చేపాట్టారని తెలిపారు లాభాలు కోసం ప్రజలు ప్రాణాలతో చేలగాటం అడుతూ, ఇటువంటి ఘాతుకానికి పూనుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు జిల్లాలోని మరేక్కడా ఇటువంటి పరిస్థితులు లెవన్నారు అక్రమ సంపాదనలకు అశపడి ఇటువంటి పనులకు పూనుకుంటున్నారని తెలిపారు ఇది కేవలం అదికారులు వైఫల్యమేనని తెలిపారు వెంటనే చేపలు చేరువులపై ఉన్న గ్రైయిండింగ్ మిషన్లు వెంటనే తోలగించాలని అనుమతులు లెని చేపలు చేరువులు పెంపకం దార్లుపై క్రిమినల్ కేసులు పెడితే తప్ప మార్పులు రావని తెలిపారు పసుమాంసం చీకెన్ వ్యర్థాలు నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రాణాలు కాపాడాలని అదికారులు కఠినంగా వ్యవహరించాలని వెంకన్న డిమాండ్ చేశారు

# గరిసింగిలో గిరి నాగు హల్ చల్



దేవరాపల్లి, మే 22 మేజర్ న్యూస్ : మండలంలోని గరిసింగి గ్రామంలో రంసాల ఈశ్వరరావు ఇంటి సమీపంలో గిరి నాగు హల్ చల్ చేసింది. దీనిని గ్రామస్తులు హతమార్చారు.బుధవారం ఉదయం ఇంటి వెనక భాగం నుంచి ఇంటిలోకి చొరబడ ుతుండగా దీనిని చూశారు . కొంత సేపు స్థానికులను పరుగులు పెట్టించింది. చివరకు దానిని హతమార్చారు. దీంతో చుట్టు పక్కల వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా రాజ్యలక్ష్మి అమ్మావారి తొలేళ్ల ఉత్సవం

పద్మనాభం, మే22, మేజర్ న్యూస్ : మండలంలో గెద్దపేట గ్రామ ప్రారంభంలో కొలువుదీరిన రాజ్యలక్ష్మి అమ్మవారి తొలేళ్ల ఉత్సవంను సోమవారం రాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఘటాలను, అమ్మవారి ప్రతిమలను రాత్రి గ్రామంలో పూర్వ ఆచారం ప్రకారం మాదిగ దప్పులతో ఘనంగా ఊరేగించారు. గ్రామ ప్రజలు అమ్మవారి ఘటాలకు పూజలు చేసారు. అనంతరం ఘటాలను గ్రామంలో ఉన్న సతకం పట్టుపై ఉంచారు.అలాగే ఉయ్యాల కంబాల ఉత్సవంకి సంబందించి తాటిచెక్క రాటలను ఏర్పాటు చేశారు. ఈ ఉయ్యాలపై మొదట ఆలయ పూజారి ఊగిన అనంతరం గ్రామ పెద్దలు ఊగారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు, ,వైస్ ఎంపీపీ మంజు బార్గవి, గ్రామ పెద్దలు సూరినాయుడు, ప్రసాదు, శ్రీను తదితరులు పాల్గన్నారు.

# జీవ వైవిధ్య ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలి

## - భూగర్భ జలవనరులను పెంపొందించండి

## - సుంకరి రామకృష్ణారావు, విశ్రాంత కులపతి, కృష్ణా విశ్వవిద్యాలయం.



జీవ వైవిధ్య ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలి అని కృష్ణా విశ్వవిద్యాలయం విశ్రాంత కులపతి సుంకరి రామకృష్ణారావు కోరారు. శనివారం ఉదయం విశాఖపట్నం ఫౌర గ్రంథాలయం లో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ఏక్షన్ ఎయిడ్ సంస్థ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్వర్క్ అమలుకు మద్దతు ఇవ్వడం ద్వారా జీవవైవిధ్య నష్టాన్ని ఆపడానికి కృషి చెయ్యాలి అని కోరారు.జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటి పెంచే కార్యక్రమాన్ని మొదలెట్టాలని కోరారు. ప్రభుత్వాలు, స్థానిక ప్రజలు, స్థానిక కమ్యూనిటీలు, ప్రభుత్వేతర సంస్థలు, చట్టసభ సభ్యులు, వ్యాపారులు, వ్యక్తులు జీవవైవిధ్య ప్రణాళిక అమలుకు మద్దతునిచ్చే మార్గాలను మెరుగు పరచడానికి ప్రోత్సహించాలన్నారు. ఎవిఎన్ డిగ్రీ కాలేజ్ జువాలజీ లెక్చరర్ అర్చన మాట్లాడుతూ సముద్రం మన భవిష్యత్తు ఆహార కెంద్రం అన్నారు. సముద్ర జీవరాశిని కూడా కాపాడటం మన బాధ్యత అన్నారు. విద్యార్థులను జీవవైవిధ్య పరిరక్షణ లో ప్రధాన భూమిక వహించేందుకు మనమంతా కృషి చెయ్యాలి అని అన్నారు. జీవ వైవిధ్య వనరులు మనం నాగరికతలను నిర్మించే మూల స్తంభాలు అని గుర్తించాలి అన్నారు. చేపలు దాదాపు 3 బిలియన్ల ప్రజలకు 20 శాతం జంతు ప్రోటీన్ను అందిస్తాయని అన్నారు. మానవుల ఆహారంలో 80 శాతానికి పైగా మొక్కల ద్వారానే లభిస్తోందని వివరించారు.నడుపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ హరిత విద్యార్థులను తయారు చేస్తున్నాను అని చెప్పడానికి గర్వంగా అనిపించిందన్నారు. విద్యార్థులను జీవవైవిధ్య పరిరక్షణ ప్రణాళిక లో భాగస్వాములు చేస్తున్నామన్నారు.సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో 14 వేల మంది విద్యార్థులను గ్రీన్ అంబాసిడర్స్ గా శిక్షణ ఇచ్చామన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 80 శాతం మంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం సాంప్రదాయ మొక్కల ఆధారిత మందులపై ఆధారపడుతున్నారని వివరించారు.ఏక్షన్ ఎయిడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశం నలుమూలలా తమ సంస్థ పనిచేస్తోంది అన్నారు. ప్రధానంగా వల్నరబుల్ కమ్యూనిటీ తో తాము పని చేస్తున్నామని వివరించారు. పర్యావరణ పరిరక్షణ, క్లైమేట్ చేంజ్ ఇంపాక్ట్, విపత్తుల సమయంలో బాధితులకు చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో మురళీ నగర్ గార్డెనింగ్ ప్రతినిధులు ఉదయ్ కుమార్, మళ్ళ సరిత, యువ సేవ సంస్థ ప్రతినిధి హరి, పీపుల్స్ పవర్ సంస్థ ప్రతినిధి భాస్కర్, ప్రముఖ ఉపాధ్యాయురాలు పంతులు లలిత, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధులు కృష్ణకుమారి, ఇందు తదితరులు మాట్లాడారు

# జోన్ - 2 కార్యాలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయండి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ

**విశాఖపట్నం, మే 23 మేజర్న్యూస్:** జివిఎంసి జోన్-2 కార్యాలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జివిఎంసి పరిధిలోని మధురవాడ జోన్-2 కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యాలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారుఈ పరిశీలనలో కమిషనర్ జోన్-2 కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి కార్యాలయం అంతా ఆకర్షణీయమైన ఆకృతులతో నిర్మాణం చేపట్టి ఆధునీకరణ మైన ఫర్నిచర్, విద్యుత్తు, కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యాలయం పక్కన ఉన్న సౌకర్య కేంద్రం (సిటిజన్ సర్వీస్ సెంటర్) ను పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారుఅనంతరం ఐటి సెజ్ వద్ద ఆదిత్య అపార్టుమెంట్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఉన్న ఐటి సెజ్ పార్కును సందర్శించి పార్కులోని పనులను, అలాగే సమీపంలో ఉన్న టెన్నిస్ కోర్టు పార్కు పనులను త్వరతగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతి రాజ్ లను ఆదేశించారు. ఐటి సెజ్ రోడ్లపై ఉన్న అనధికార బడ్డీలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ ఆదేశించారుఈ



పర్యటనలో ఏ.డి.హెచ్ సురేష్, ఏ.ఎం.హెచ్.ఓ కిషోర్, ఉప కార్యనిర్వహక ఇంజినీర్ వంశి, సహాయక ఇంజినీర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

**నర్సీపట్నం, మే 22, మేజర్న్యూస్:** మంగళవారం రాత్రి నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి ఎస్సీ కాలనీలో ఒక వ్యక్తిపై జరిగిన హత్యాయత్నం ఘటనలో ఆరుగురు






ముద్దాయిలను అదుపు లోకి తీసుకొని రిమాండ్ కు తరలించా మని పట్టణ ఎస్ఐ సుధాకర్ ఒక ప్రకట నలో తెలిపారు. ఎస్సై సుధాకర్ అందిం చిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు పది గంటల సమయంలో పెద్దబొడ్డేపల్లి ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పొన్నపు కుమార్ పై అతని ఇంటివద్ద ఆరుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేయగా అతనికి పొట్టపైన, మరియు చేతి పైన బలమైన గాయాలు తగిలాయన్నారు. ప్రస్తుతం బాధితుడు కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పెద్దబొడ్డపల్లికి చెందిన జల్లూరి రాజా , జల్లూరి రాజు, జల్లూరి లోవరాజు, జల్లూరి కిషోర్ కుమార్, జల్లూరి చిన్నా , అయ్యన్న కాలనీకి చెందిన సీరం అజయ్ కుమార్ అనే ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. 2019 వ సంవత్సరంలో ఒక హత్యాయత్నం కేసులో రాజీ పడదామని ఇరు వర్గాలు మాట్లాడుకున్నారని, కానీ రాజీ పడకపోవడంతో వారి మధ్య ఘర్షణ జరిగి దాడి చేసుకోవడం జరిగిందన్నారు. అప్పటి కేసులో మధ్యవర్తులుగా వ్యవహరించిన జల్లూరి ఏసు, పొన్నపు కుమార్ మధ్య ప్రధానంగా గొడవ జరిగిందన్నారు.

## కొత్తకోటను చుట్టూముట్టిన పోలీసులు

### రికార్డులు లేని వాహనాలు సీజ్



రావికమతం, మే 22, మేజర్‌న్యూస్: మండలంలో కొత్తకోట గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్‌లో భాగంగా ప్రతి ఇంటిని పరిశీలించి రికార్డులు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తకోట సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలోఎస్సై లక్ష్మణరావు సర్కిల్ పరిధిలో సిబ్బంది బుధవారం తెల్లవారుజామునుంచే ముఖ్యమైన కూడళ్ళు, గ్రామ శివార్లకు వెళ్ళి వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి రికార్డులులేని 72 ద్విచక్ర వాహనాలు 2ఆటోలు, ఒక బలోరా వాహనం, ఒక కారు స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ అప్పలనాయుడు మాట్లాడుతూ వాహన చోరీలు నివారణకు ఇటువంటి తనిఖీలు చేపడతామన్నారు. తనిఖీ సమయంలో ఏ కారణం చేతనైనా రికార్డులు చూపలేని వాహన యజమానులు తరువాత స్టేషన్కు వచ్చి సరైన రికార్డులు సమర్పించిన యెడల సంబంధిత వాహనాన్ని రిలీజ్ చేస్తామన్నారు. ఈ తనిఖీలలో సర్కిల్ పరిధిలోకొత్తకోట, రోలుగుంట, రావికమతం, బుచ్చెయ్యపేట ఎస్సైలు లక్ష్మణరావు, సురేష్, ధనుంజయనాయుడు, ఈశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ



పాచిపెంట, మే 22, మేజర్‌న్యూస్: రాయితీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగపరుచుకుని భూసారాన్ని పెంచే దిశగా చూడాలని సాలూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన్ రావు అన్నారు. మండలంలో కోస్టు వలస మరియు మంచాడ వలస గ్రామాలలో జీలుగ కట్టే జనుము మరియు పిల్లి పెసర పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ డీ ఏ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన అధిక దిగుబడులు పొందాలంటే కేవలం రసాయన ఎరువులు మీద మాత్రమే ఆధారపడితే సరిపోదని వేసిన రసాయన ఎరువులు కూడా పంటకు పూర్తిస్థాయిలో అందాలనీ అన్నారు. భూమిలో పోషకాల సమతుల్యత ఉండాలని కాబట్టి భూమిలో భూసారంగా పిలుచుకునే సేంద్రియ కర్బన శాతం పెరగాలంటే రైతులు తప్పనిసరిగా రాయితీ పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకుని పూత దశలో కలియ దున్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారికే తిరుపతిరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ కుమార్, మోహన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు కార్టూనిస్ట్ తెలిసెట్టి జయంతి



బొబ్బిలి, మే 22, మేజర్‌న్యూస్: తొలి తెలుగు కార్టూనిస్ట్ తెలిసెట్టి రామారావు జయంతి సందర్భంగా నిర్వహించిన కార్టూన్ల పోటీ బహుమతి ప్రధాన ఉత్సవం నిన్న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగింది. ఈ పోటీలో బహుమతి సాధించిన స్థానిక కార్టూనిస్టు గుంట్రెడ్డి భాస్కరరావు భానుకు ఈ బహుమతిని, ప్రముఖ చలనచిత్రనటులుశ్రీ హర్షవర్ధన్, సంఘసేవకరాలు శ్రీమతి సత్యవాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషాభివృద్ధి సంఘ సభ్యులు మామిడి హరికృష్ణ ప్రముఖ కార్టూన్స్ సరసి శంఖు,సుధామ హాస్యానందం ఎడిటర్ రాము రాష్ట్రము నలుమూలల నుండి వచ్చిన కార్టూనిస్టులు పాల్గొన్నారు.

## వేతనదారులకు పని కల్పించాలి



రేగిడి, మే 22, మేజర్‌న్యూస్: మండలం లోని అన్ని పంచాయతీల్లో వేతనదారులకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఏపిడి మీసాల శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తో వారాంతపు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులకు 300 రూపాయలు వచ్చే విధంగా కొలతలు ఇచ్చి పనిచేయించాలని తెలిపారు.మెట్టు పొలం ఉన్న సన్న చిన్న కారు రైతులకు పండ్ల తోటలు వేసుకోవడానికి అవకాశం ఉందని, తోటలు ఉన్న రైతులకు కందకాలు తవ్వుకొనుటకు, చెట్టు చుట్టూ ట్రెంచ్ లు తవ్వుకొనుటకు,చిన్న నీటి కుంటలు త్రవ్వుటకు అవకాశం ఉందన్నారు. 90రోజుల హౌసింగ్ పేమెంట్ చేయాలని అన్నారు. మేట్లు ప్రతిరోజూ ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు పంపించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపిఓ ఎస్ హరినాథ్, ఈసీ రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జోన్ చైర్మన్‌గా లయన్ పొన్నాడ

### - అందరి సహకారం మరువలేనిధి
### - అభినందనలు తెలిపిన ప్రముఖులు



శ్రీకాకుళం, మే 22, మేజర్‌న్యూస్: 2024/2025 సంవత్సరంనకు గాను 316 ఏ గవర్నర్ ఎన్.వి.బి.ఎస్.ఎస్.ప్రసాద్ నేతృత్వం లో ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్‌గా లయన్ పొన్నా డ రవి కుమార్ కు స్థానం లభించింది. ఈ సంద ర్భంగా రవికుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. మీ అందరి సహ కారంతోనే ఇది సాధ్యమైందని, మీ సహకారం మరువ లేనిదని, 2019 లో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సభ్యునిగా ప్రస్థానం ప్రారం భించిన తర్వాత క్లబ్ ట్రెజరర్‌గా, సెక్రటరీ గా, క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలు అందించానని తర్వాత 2023/2024 కాలానికి క్లబ్ ప్రెసిడెంట్‌గా జిల్లాలో అనేక సేవా కార్యక్రమంలతోపాటు, ప్రజలకు అందుబా టులో ఉండే అవకాశం వచ్చిం దన్నారు. నా సేవా కార్యక్రమంలు గుర్తించిన క్లబ్ మెంటార్ నటుకుల మో హన్ గవర్నర్‌కు సిఫార్సు చేసి జోన్ చైర్మన్‌గా చేసినందులకు అతనికి ధన్యవా ద ములు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. దేవబుషణం, డాక్టర్ బి. సురే ష్, డాక్ట ర్ పైడి సింధూర, సభ్యులు ఉర్లం. శివతేజ అభినందనలు తెలిపి మాట్లా దుతూ రవి కుమార్ అధ్యక్షతన ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని, నిరంతరం సేవ చెయ్యాలనే తపన పడుతూ సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమా లతో పాటు, అవగాహనా కార్యక్రమాలతో విద్యారణీ, విద్యార్థిలలో చైత న్యం కలిగించారన్నారు. గడిచిన ఎన్నికలలో ఓటుపై అవగాహన కలిగి స్తూ ఆయన చేసిన ఫలితం సూన్యమవ్వలేదనే చెప్పాలి. ఆయన చొరవతో వోటింగ్ శాతం పెర గటం విశేషం ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, అధికారుల తోపాటు జిల్లా నలుమూలలు నుండి ప్రశంసలందుకున్నారు. లైన్ రవి కుమార్ ఇంటర్నే షనల్ జోన్ చైర్మన్‌గా ఎన్నిక పట్ల పలువురు వక్తలు అభినందనలు తెలిపారు.

# కాయ్ రాజా కాయ్...

### ఎన్నికల ముగిసిన తర్వాత జోరుగా సాగిపోతున్న పందాలు

పూసపాటిరేగ, మే 8, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్నికలు ముగిశాక ప్రధాన పార్టీల్లో గెలుపులపై తీర ప్రాంత గ్రామాల్లో పందాలు జోరందుకుంటున్నాయి. గత రెండు, మూడు శాసనసభ ఎన్నికల నుంచి ఎన్నికల ముందు వాటి ఫలితాలపై కొందరు పందెం రాయుళ్లు అదే పనిగట్టుకుని లక్షల్లో పందెం కాస్తు వస్తుండడం ఆనవైతిగా వస్తుంది. తాజాగా ఎన్నికలు జరిగి వారం రోజులు దాటుపోతుండడంతో ఫలితాలపై ఉత్కంఠ ఒకవైపు ఉంటుండగా అదే రీతిలో పందాల జోరు కూడా ఎక్కువైంది. ప్రధాన పార్టీలకు చెందిన కొందరు రాష్ట్ర ప్రభుత్వంపై ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్నదానిపై లక్షల్లో పందాలు కాస్తుం డగా, ఇరు పార్టీలకు చెందిన మరికొందరు నాయకులు మాత్రం నియోజక వర్గంలో వైకాపా, జనసేన పార్టీల అభ్యర్థులపై లక్షల్లో పందాలు కాస్తూ వస్తున్నా రు. ఇప్పటికే తీరప్రాంతంలో పరిశ్రమలకు వెళ్తున్న కార్మికుల సైతం తలో లక్ష రూపాయలు చొప్పున పదిమంది యువకులు ఏకమై రూ. 10 లక్షల వరకు బెట్టింగులు వైకాపా గెలుస్తుందని, కాదు జనసేన గెలుస్తుందని ఆ పార్టీకి చెందిన యువకులు పందెం కాశారు. అదే విధంగా రిల్లివలసలో కూడా పందాల జోరు లక్షల్లో జరిగిపోతున్నాయి.

పలు పార్టీలకు చెందిన కొందరు బడా నాయకులు ఇళ్ల ఫ్లాట్లు, అవసరమైతే భూములపై కూడా పందాలు కాస్తామంటూ ఇరు పార్టీలోనూ హడావుడి ఎక్కువగా సాగుతుంది. ఫలితాలు ఇంకా పది రోజులు వ్యవధి ఉండడంతో ఈ పెంధాల జోరు ఆస్తులపై మరింత ప్రభావం పెరిగి ఇటు దారితీస్తుందా అన్న చర్చ పలు రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది.

# యదేచ్ఛగా మద్యం బెల్ట్ షాపులు

### పట్టింపు లేని అధికారులు

పాచిపెంట, మే 22, మేజర్‌న్యూస్: మండలంలో మద్యం బెల్ట్ షాపులు ఇబ్బడి ముబ్బడిగా నడుస్తున్నప్పటికీ అరికట్టాల్సిన అధికారులు చిత్తశుద్ధి లేకపోవడం మూలంగా మందుబాబులు జోబులకు చిల్లులు పడుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ మద్యం దుకాణాల నుండి తీసుకువచ్చిన మద్యం సీసాలు దాదాపు రెండింతల ధరకు అమ్మకాలు చేపట్టి బెల్ట్ షాప్ నిర్వాహకులు ఇవ్వబడిగా రెండు చేతుల సంపాదిస్తుంటే బలహీనతలకు లోబడిన మందుబాబులు జోబులకు చిల్లులు పడుతున్నాయి. ఇలా అధికృత ప్రభుత్వ షాపు నుండి వచ్చిన మద్యం సీసాలు ఎలా వచ్చాయి ఎలా వస్తున్నాయి అన్న విషయంలో నివారించాల్సిన అధికారులు తెలిసి తెలియనట్లు ఉండడంతో వ్యాపారుల మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. వాచ్చెంట మండల కేంద్రంలో నుండి ప్రభుత్వ మద్యం దుకాణం ద్వారా మద్యం చేశారు కమిషన్ రూపంలో బెల్ట్ షాపు నిర్వాహకులకు ఎప్పటికప్పుడు దొడ్డిదారిన అందజేస్తున్నారు బలంగా వినిపిస్తు న్నాయి. వీటిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితాలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా నిర్వాహకులు నిర్వహించి డబ్బు సంపాదిస్తున్నారు. 130, 150, 230 ప్రభుత్వ ధరలు చేసే మద్యం వై దాదాపు 100 రూపాయలు అదనంగా వీరంతులను గమనార్హం. ఇలా వేళలు పట్టింపు లేకుండా రాయింపగళ్ళు బెల్ట్ షాపుల్లో మద్యం దొరకడం మూలంగా మందుబాబులు అసాంఘిక కార్యక్రమాలకు వీధుల్లో అల్లరి మొగుడు ఆకుతాయలు బెడద అధికంగా ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి బెల్ట్ షాపులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్సైజ్ శాఖ తీరు మద్యం దుకాణ సేల్స్





మెన్లు బేజారు... మండలంలోని మంచాడవలస పాంచాలి పాచిపెట్ట గ్రామాలలో ప్రభుత్వ మద్యం దుకాణాలు నడుపుతున్నారు. వాటిలో ముగ్గురు సూపర్వైజర్లు 9 మంది సేల్స్ బాయిలు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో సూపర్వైజర్ల నిర్వాకం మూలంగా మద్యం బాబులు తో పడిన గొడవ మూలంగా వాచ్చెంట మద్యం షాపు ఎదుట ధర్నాకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సూపర్వైజర్ ను బదిలీ చేయకుండా సేల్స్ బాయిలను బదిలీ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని సేల్స్ బాయిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కారణం ఒకరైతే శిక్ష ఒకరికా అంటూ తమ అభ్యంతరాలను తెలియజేస్తున్నారు ఎక్సైజ్ శాఖ వింత లీడర్తో సేల్స్ బాయిల్ పరిస్థితి అగంబి గోచితంగా మారిందని ఎప్పటికప్పుడు నిబంధనల పేరిట మార్పు చేర్పులు చేయడం మూలంగా కష్టాలు పడుతున్నామని అంటున్నారు.

# ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

### మన్యం జిల్లా ఎస్పి సునీల్ సరైన



పార్వతీపురం రూరల్, మే 22, మేజర్‌న్యూస్: ఎన్నికలు ముగిసినప్పటికి ఓట్ల లెక్కింపు జరిగేంతవరకు రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఈసీ ఆదేశాల ప్రకారం ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలని, ప్రధానంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలు యొక్క పూర్తి వివరాలను రిజిస్టర్లో పొందుపరచాలని మన్యం జిల్లా ఎస్పి సునీల్ సరైన ఆదేశాలు ఇచ్చారు.

మండలంలోని వెంకంపేట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ ను బుధవారం అయిన ఆకస్మికంగా సందర్శించారు. ఈసీ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన చెక్పోస్టో సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంగా విడతలవారీగా విధులు నిర్వహించి సక్రమంగా వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే వివాదాస్పద గ్రామాలను గుర్తించి పోలీసు నిఘాను పెట్టామని ఓట్ల లెక్కింపు జరిగేంత వరకు ఎవరు కూడా వ్యక్తిగత కక్షులకు దిగకుండా బైండ్ వర్క్ కేసులు కూడా నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా ఇటువంటి మాదిగ ద్రవ్యాలు గానీ, మారణాయుధాలు, పెట్రోలు, బాడా సంధ్య సామాగ్రి రవాణాలు గానీ జరగకూడదని ఆయన అన్నారు .తనికెల్లో ఆయనతోపాటు గ్రామీణ సీఐ రవీంద్ర కుమార్, ఎస్సై దినకర్ ఉన్నారు.

# ఎన్నాళ్ళు.. బురద నీళ్లు తాగాలి..?

### - ఖాళీ బిందెలతో మహిళలు నిరసన
### - అధికారులకు చిత్తశుద్ధి లేదు.. సిపిఎం నాయకులు

పార్వతీపురం రూరల్, మే 22, మేజర్‌న్యూస్: పట్టణ వాసులకు తాగేందుకు మంచినీరు ఇవ్వలేని అధికారి అంతరంగం పాలకవర్గం ఏ అభివృద్ధి చేస్తారని కేవలం ప్రచారాల కోసమే కోట్ల రూపాయలు తాగునీటి కోసం హత్య చేస్తున్నామని చెప్పడం తప్ప అది ఆచరణలో కనబడడం లేదని నేటికీ పట్టణ ప్రజలు బురద నీటిని ఉపయోగిస్తూ దాన్ని తాగుతూ రోగాల బారిన పడుతున్న దానికి బాధ్యులు ఎవరని సిపిఎం నాయకులు గొర్రెలు సన్యాసి ప్రశ్నించారు. గత కొద్దిరోజులుగా మున్సిపాలిటీ పరిధిలో కుళాయిల ద్వారా బురద నీరు సరఫరా కావడంతో మహిళలు అసహనానికి గురై ఖాళీ బిందెలతో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో విడుదలవుతున్న బురద నీటి సమస్యను శాశ్వతంగా నివారించాలని, ప్రతిరోజు నీటిని విడుదల చేసేటట్లుగా తగు చర్యలు చేపట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, మరియు పిల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అనంతరం డిఈ కిరణ్ కుమార్ కు వినతిపత్రాన్ని అందయించారు. మేదర వీధికి గత వారం రోజులుగా మంచి నీరు అందడం లేదని, వస్తున్న కొద్దిపాటి నీటిలో బురద నీరు రావడంతో త్రాగుటకు ఉపయోగకరంగా లేదని, వీధి లైట్లు పూర్తిగా వెలగడం లేదని, అలాగే రోడ్లు వేయడం వలన బోర్లు కిందకైపోవడంతో నీళ్లు పట్టుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని గత కొన్ని రోజులుగా స్థానిక



ప్రజాప్రతినిధులకు, ఉన్నత సిబ్బందికి తెలియజేసిన స్పందించడం లేదని తెలిపారు. ఒకవైపు మండుట ఎండా కాలంలో జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పట్టణంలో త్రాగునీరు, విద్యుత్తు సకాలంలో అందించకపోవడం దౌర్భాగ్యం అని, వెంటనే స్పందించి మేదరవీధికీ బురద నీళ్ల తరచుగా రావటానికి గల కారణాన్ని పరిశీలించి మరియు పైపులైన్లు మరమ్మతులు చేపట్టి, పట్టణంలో కూడా బురద నీళ్లు నివారించుటకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు కుళాయి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి అరుణ, పిల్లి రమ్య, సరస్వతి, ఎన్. అప్పాయ్యమ్మ, ఆదిలక్ష్మి, కోళ్ల విజయ, సునీత, వెంకటలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



విజయనగరం బ్యూరో, మే 22, మేజర్‌న్యూస్: కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్.పి దీపికా పాటిల్ తో కలసి లెండి కాలేజ్, జె ఎన్ టి యూ జి లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ సిబ్బందికి, మీడియా కు ఏ ఒక్కరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల లోపలికి అనుమతి లేనందున మొబైల్ ఫోన్ డిపాజిట్ వాటర్ ప్రూఫ్ రూమ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్ల కు , అభ్యర్థులకు ప్రత్యేకంగా టెంట్లను ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మీడియా వారికోసం మీడియా రూమ్ ఏర్పాటు చేయాలని, మీడియా వారితో కౌంటింగ్ కేంద్రం వద్దకు పోలీస్ ఎస్కార్ట్ తో పంపాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లకు, భోజన ఏర్పాట్లు, తాగు నీరు, టెంట్ లను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ వద్ద డ్రైవర్ల కు కూడా షెడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ గేట్ వద్ద ఐ.డి కార్డ్ ను చూసి లోపలకి పంపాలని, రెండు దశలలో చెకింగ్ ఉండాలని ఎస్.పి కు సూచించారు. కలెక్టర్ వెంట జె.సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, ఆర్.డి.ఓ సూర్య కళ, డిప్యూటీ సి.ఈ.ఓ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# విద్యా కానుక విజయవంతం చేయాలి

### సమావేశంలో సమగ్ర శిక్ష అభియాన్ సి. ఈ. ఓ.ఆదినారాయణ సూచన



తెర్లం, మే 22, మేజర్‌న్యూస్: విద్యాకానుక కేంద్రం లో వసుతుల ఏర్పాటు రికార్డ్స్ తదితర వస్తువుల భద్రత పై దృష్టి సారించాలని సమగ్ర శిక్ష అభియాన్ సి. ఈ. ఓ. ఆదినారాయణ సూచించారు. బుధవారం స్థానిక మండల మానవ వన రుల అభివృధి కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యా కానుకల పంపిణీ కేంద్రం విజయ వంతంగా ఉండేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే సమగ్ర శిక్ష అభియాన్ అసిస్టెంట్ సి. ఈ. ఓ.రామారావు ఎం. ఈ. ఓ జె. త్రినాథ రావు లు పలు సూచనలు సలహాలు అందించారు. కార్య క్రమంలో వారితో పాటు సి. ఆర్.పి లు మానవ వనరుల అభివృద్ధి కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్త హీనతపై శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





పార్వతీపురం, మే 22, మేజర్‌న్యూస్: రక్త హీనతపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు క్యార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వైద్యాధికారులతో సమీక్షాస మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణిలలో రక్తహీనత, ప్రసవ మరణాలు, తల్లిబిడ్డల నమోదు, ఎబిహెచ్ఎ యాప్ నమోదు, ఆసుపత్రిప్రసవాలు, బర్త్ ప్లానింగు, కంటివెలుగు, 108 వాహనాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గర్భిణీలలో రక్తహీనత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం రక్తహీనత గల గర్భిణీ స్త్రీలకు అందించిన సేవలపై సమీక్ష నిర్వహించి నివేదిక అందించాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మహిళాశిశుసంక్షేమశాఖ అధికారులు, వైద్యసిబ్బంది తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రసవ మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, అన్నిఆసుపత్రులలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాలని తెలిపారు. ఆసుపత్రులలో విద్యుత్ అంతరాయం కలుగకుండా అవసరమైన పత్యామ్నాయ ఏర్పాట్లు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం చూపించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 400 గ్రామాలలో స్ప్రేయింగు చేయాలని, స్ప్రేయింగుకు సరైన పద్ధతిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. స్ప్రేయింగు ప్రక్రియ సక్రమంగా చేయుటకు ప్రజల సహకారం అవసరమని అందుకు గాను స్థానికులు, ఉద్యోగులు సహకారం తీసుకొని సమన్వయంతో పూర్తిచేయాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంటుందని, డ్రైడే తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్య అదికారి డా. కె.విజయపార్వతి, డి.ఐ.ఓ. డా. ఎం నారాయణ, ఇతర అధికారులు డా. ఎం వినోద్, డా. శివకుమార్, డా. డిఎల్ఆర్ రఘుకుమార్, డా. టి జగన్మోహన రావు, మెడికల్ ఆఫీసర్లు, సి. హెచ్.సి., పి. హెచ్.సి. డాక్టర్లు పాల్గొన్నారు.

## ప్రతి గిరిజన విద్యార్థికి కళాశాల సీటు కల్పించాలి



పార్వతీపురం, మే 22, మేజర్ న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు గురు కుల కళాశాలలో సీటు కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాడంగి సాయిబాబా, పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కొమరాడ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను కళాశాలగా అప్గ్రేట్ చేస్తామని అధికారులు ప్రకటన చేశారని ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని వెంటనే చర్యలు చేపట్టి ఈ విద్యా సంవత్సరంలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఏ టి డబ్ల్యూ ఓ పరిధిలో బాలుర, బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉన్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఆ దిశగా జిల్లా కలెక్టర్ పిఓఐటిడిఏ సీతంపేట పార్వతీపురంలో దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వివిధ గురుకుల కళాశాలలో 1030 సీట్లు అందుబాటులో ఉండగా 2572 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ సీటు కల్పించే చర్యలను చేపట్టాలని కోరారు.

## అయ్యప్ప గురుస్వామి మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అయ్యప్ప భక్తులు



బొబ్బిలి, మే 22, మేజర్‌న్యూస్: బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో మామిడి అప్పారావు గురుస్వామి అంటే తెలియని వారు ఉండరు. ఈ మేరకు మామిడి అప్పారావు గురుస్వామి విశాఖ పట్నం లో ఆసుపత్రి లో మరణించారు. ఆయన మృతదేహాన్ని బుధవారం ఉదయం 11:30 12:30 మధ్య లో స్వామి ని తీసుకు వచ్చారు. మధ్యాహ్నం 2:00 కి అంత్యక్రియలు ఉంటాయని అప్పారావు గురుస్వామి శిష్యులు తెలిపారు. ఈయన మృతి పట్ల వార్డు సచివాలయం అడ్మిన్ గణపతి, అడ్మిన్ సెక్రటరీ, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. గురుస్వామి మృతి అయ్యప్ప భక్తులు కు తీరని లోటని పేర్కొన్నారు.

## అన్ని ఆక్రమణలు సక్రమమైనవేనా!

### - పేటలో ఇష్టారాజ్యముగా ప్రభుత్వ స్థలాల ఆక్రమణ
### - ఫిర్యాదులపై కదిలిన యంత్రాంగం మొదటి రోజే హడావుడి
### - అనంతరము ఆ స్థలాలలోనే వెలుస్తున్న పక్కా భవనాలు



నరసన్నపేట, మే 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం, మురుగునీటి కాలువలను ఆక్రమణ చేయడం, చెరువులను ఆక్రమిం చుకుని నిర్మాణాలు చేపట్టడం నిత్యకృత్యాలుగా మారాయి. అక్రమ నిర్మాణాలపై ఆక్రమణలపై ఫిర్యాదుల అందిన వెంటనే హడావుడి చేసే పంచాయతీ యంత్రాం గం వాటిని పరిశీలించి, యజమానులను హెచ్చరించడం జరిగిపోతుంది. ఆరోజు నిర్మాణాలు, ఆక్రమణలు ఆగిపోతాయి, మళ్లీ కొద్ది రోజుల్లోనే పక్కాభవనాలు వెలుస్తాయి. ఆక్రమణలు కొనసాగుతాయి. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణదారుల వైపోతాయి. ఈ వింత పరిస్థితి ఒక్క నరసన్నపేట పట్టణంలోనే కానవస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు లేకపోవడం. కొన్ని చెరువులను ఆక్రమణదారులకు ధారా దత్తం చేయడం వాటిలో పక్కా భవనాల నిర్మాణాలు జరిగిపోవడం. పట్టణవాసులలో విస్మయానికి గురిచేస్తుంది. అక్రమ నిర్మాణాలను నిరోధించవలసిన అధికార యంత్రాంగం తమ వంతు సహాయం చేస్తుందని అపవాదు మూటగట్టుకోవలసి వస్తుంది. అక్రమ నిర్మాణాలపై, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై, చెరువుల ఆక్రమణ పై మొదటి రోజు చేసిన హడావుడి తరువాత కూడా కొనసాగించాలని, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

